

8లో..

# ఘనంగా సురమాంబ ఉత్సవాలు

- ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మార్త రమేష్


# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 146
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
మార్చి 04, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## ప్రజా సేవకు అంకితం కావాలి

**ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కడియం కావ్య**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సుబేదారిలోని ఎమ్మెల్యే ఇంటికి వెల్లిన ఎంపీ నాగరాజుకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కేఆర్.నాగరాజు సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉంటూ ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు (టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లందుల విజయ్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**– వరంగల్ వాయిస్, హనుమకొండ**



2లో..

## నిందితుల వేటలో జాగిలం కీలకం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



8లో..

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

- వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం



2లో..

## భవిష్యత్ తెలంగాణకు.. విలువలతో కూడిన విధాన చట్టం కావాలి

- సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కె.శ్రీనివాస్



వివరాలు2లో..

# ఎకరానికి రూ.5 కోట్లు

## పరిహారం చెల్లిస్తేనే భూములిస్తాం




- ఎయిర్‌పోర్ట్ భూ సర్వేను అడ్డుకున్న రైతులు
- భూ యజమానులకు న్యాయం చేయాలంటూ డిమాండ్
- మహిళలతో కలిసి ఆందోళన
- మామునూరు వద్ద తీవ్ర ఉద్రిక్తత
- ధర్నాను అడ్డుకున్న పోలీసులు



ఎకరానికి రూ.5 కోట్ల పరిహారం చెల్లించడంతోపాటు తమ గ్రామం నుంచి హైవే నిర్మిస్తేనే మా పంట భూములిస్తామంటూ నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేశాకే సర్వే చేపట్టాలంటూ మహిళలతో కలిసి నిరసన చేశారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు సర్వే అధికారులతో అక్కడకు చేరుకోగా స్థానిక రైతులు, మహిళలు వారిని అడ్డుకున్నారు. పరిహారం విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు సర్వే చేపట్టకూడదంటూ హెచ్చరించారు. మంత్రి కొండా సురేఖ ఒక మాట చెబితే స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరో మాట చెప్పడంతో గందరగోళ పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో భూసేకరణ సర్వే తాత్కాలికంగా నిలిచిపోయింది. **- వరంగల్ వాయిస్ ప్రతినిధి**

# ఎకరానికి రూ.5 కోట్లు

## పరిహారం చెల్లిస్తేనే భూములిస్తాం

- ఎయిర్‌పోర్ట్ భూ సర్వేను అడ్డుకున్న రైతులు
- భూ యజమానులకు న్యాయం చేయాలంటూ డిమాండ్
- మహిళలతో కలిసి ఆందోళన
- మామునూరు వద్ద తీవ్ర ఉద్రిక్తత
- ధర్నాను అడ్డుకున్న పోలీసులు



**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** మామునూరు ఎయిర్‌పోర్టు సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలంటూ అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. మార్కెట్ ధరకి తగినట్టుగా పరిహారం చెల్లిస్తేనే భూములు ఇస్తామంటూ నినదించారు. ఒక్కో ఎకరానికి రూ.5 కోట్ల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంతో నక్కలపల్లి, గుంటూరుపల్లి, నల్లకుంటగాడిపల్లి గ్రామాలు పూర్తిగా కనుమరుగు కానున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. రన్ వే కారణంగా నక్కలపల్లి రోడ్డు పూర్తిగా కనిపించకుండా పోయే ప్రమాదం ఉన్నందున తమకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం చూపించాకే సర్వే చేపట్టాలంటూ గుంటూరు పల్లి, గాడిపెల్లి గ్రామాలకు చెందిన రైతులు నక్కలపల్లి ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు.

### ప్రధాన రహదారిపై ఆందోళన..

మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. మహిళలు, రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోవడంతో తమకు రహదారి సౌకర్యం లేకుండా పోతుందంటూ ఆందోళనకు దిగారు. రహదారి మూసివేయడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 200మంది రైతులు, మహిళలు నక్కలపల్లిలో నిరసనకు దిగడంతో విషయం తెలుసుకున్న పోలీసులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకొని పరిస్థితులను చక్కదిద్దారు. రహదారిపై దర్నా చేసేందుకు అనుమతి లేదంటూ వారిని అక్కడినుంచి పంపించేందుకు పోలీసులు ప్రయత్నించగా రైతులు తిరగబడ్డారు. జై జవాన్..జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు.

### స్పందన కరువు..

ఎయిర్‌పోర్టు రావడంతో ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు ప్రకటించారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ గతంలోనే హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారన్నారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### సర్వే అడ్డగింత..

మామునూరు విమానాశ్రయానికి ఇప్పటికే ఉన్న 690 ఎకరాలు గతంలో ఎయిర్ పోర్ట్ అథారిటీకి కేటాయింపులు జరిగాయి. కాని కొత్త రన్ వేలు, టెర్మినల్స్ నిర్మాణాలతోపాటు మౌలిక సదుపాయా కల్పనకు అదనంగా 280 ఎకరాల భూమి అవసరం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పూర్తి చేసి అప్పగిస్తే రెండున్నర ఏళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తి చేస్తామంటూ కేంద్ర పౌరవిమానయాన మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండో ఎయిర్‌పోర్టుకు మార్గం సుగమం అయిన నేపథ్యంలో ఇక్కడ భూసేకరణకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే మంగళవారం ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు నేతృత్వంలో సర్వే చేసేందుకు సిద్దమయ్యారు. అయితే తమకు పరిహారం చెల్లించాకే సర్వే చేపట్టాలంటూ స్థానిక రైతులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సర్వేను అడ్డుకున్నారు. అధికారులను నిలదీశారు. తమకు న్యాయం చేయాలంటూ పట్టుబట్టారు. రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టర్‌తో వరంగల్ ఆర్డీవో, తహసీల్దార్ ఫోన్ లో సంప్రదింపులు జరుపారు. ఆమె సూచనలతో భూసేకరణ సర్వేను తాత్కాలికంగా నిలిపివేశారు.









## నిందితుల వేటలో జాగిలం కీలకం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, క్రైం :** నేరాలకు పాల్పడిన వారిని పట్టుకోవడంలో పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మొయినాబాద్‌లోని పోలీస్ జాగిలాల శిక్షణా కేంద్రంలో ఎనిమిది నెలల శిక్షణను పూర్తి చేసుకొని మంగళవారం వరంగల్ కమిషనరేట్ పోలీస్ డాగ్ స్క్వాడ్‌లో చేరేందుకు సిద్ధమైన ఐదు పోలీస్ జాగిలాలు సీపీ పరిశీలించారు. పేలుడు పదార్థాలను పసిగట్టే ఈ ఐదు జాగిలాల్లో మూడు బెల్జియన్ మాలినోస్, రెండు గొల్డెన్ రీట్రీవర్ జాతులకు చెందినవిగా పేర్కొన్నారు. వీటికి రానా, జానీ, దయానా, మాక్స్, కైరో గా నామకరణం చేశారు. నూతనంగా వచ్చిన జాగిలాలకు మెరుగైన వసతిని ఏర్పాటు చేయాల్సిందిగా సీపీ సంబంధిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ సురేష్‌కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జి హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్‌తో పాటు హ్యాండ్లర్లు రాజేష్ కుమార్, వెంకన్న, సురేష్, దిలిప్ పాల్గొన్నారు.

## భవిష్యత్ తెలంగాణకు విలువలతో కూడిన విధాన చట్రం కావాలి

- సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కె.శ్రీనివాస్




**వరంగల్ వాయిస్, కేయూ :** 'భవిష్యత్ తెలంగాణకు విలువలతో కూడిన విధాన చట్రం కావాలి' అని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కె.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ సెమినార్ హాల్ లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆచార్య బి.జనార్ధన్ రావు 23 వ వార్షిక స్మారక ఉపన్యాస కార్యక్రమంలో శ్రీనివాస్ ప్రధాన వ్యక్తిగా విచ్చేసి 'తెలంగాణ ఆఫ్టర్ ఎ డికడే : ఎమర్జింగ్ పొలిటికల్ అండ్ సోషల్ సీనరియస్ ' అనే అంశంపై అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. గొప్ప తాత్త్విక సిద్ధాంతకర్త ఆచార్య బి.జనార్ధన్ రావు అని కొనియాడారు. అయన సమగ్ర అభివృద్ధితో కూడుకున్న తెలంగాణను ఊహించి రూపకల్పన చేశారన్నారు. అయితే అయన ఊహలకు అనుగుణంగా జరుగలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర డైనమిక్స్ మారుతున్నయని మూడో వర్గం ఏమర్జ్ అవుతుందన్నారు. తెలంగాణ గ్రామాలు డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్, లోన్ యాప్ ల వ్యసనాల భారిలో పడి నిష్క్రియ పరులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేయటానికి విముఖత చూపడంతో ఇతర రాష్ట్ర కార్మికులు వలస వస్తున్నారన్నారు. దీని నివారణకు సాంస్కృతిక ఉద్యమం జరగాలన్నారు. ఉపాధి–అవకాశాల మధ్య అగాధం పెరిగిందని, చిరు వ్యాపారులతో ఉత్తరాది వారి ప్రాభల్యం పెరిగిందన్నారు. దీని నివారణకు ప్రభుత్వ జోక్యం అవసరమన్నారు. అ దిశాగా ఆలోచించాలన్నారు. రియల్ ఎస్టేట్ పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార భద్రత అంటే కేవలం వరి లభ్యత ఒక్కటే కాదన్నారు. గత 10 సంవత్సరాలలో ఏడు వేల మంది రైతులు ఆత్మ హత్య చేసుకున్నారని, అదే విధంగా విద్య, వైద్యం నిర్లక్ష్యం కాబడిందన్నారు. పాలకులలో జవాబు దారి తనం పెరగాలని 10 సంవత్సరాలలో నైతికత లేకుండా పోయిందన్నారు. సివిల్ సొసైటీలో చైతన్యం తగ్గిందన్నారు. దేశ రాజకీయలకు భిన్నంగా తెలంగాణ కొనసాగుతోందన్నారు. హింస పెరిగిందని అందరి బాగుకోసం, భవిష్యత్ తెలంగాణ కోసం తెలంగాణ ఉద్యమ సమాజం పునరాలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో బియ్యాల జనార్ధన రావు మెమోరియల్ ఫౌండేషన్ బాధ్యులు ఆచార్య ఇ.రేవతి, ఆచార్య కె.మురళి మనోహర్, ఆచార్య నరేంద్ర బాబుతో పాటు బుచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, మార్చి 04, 2025

# రంజాన్‌కు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**▪ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి**




**వరంగల్ వాయిస్, ములుగు :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ సీ హెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి అధికారులతో సమావేశమై, రంజాన్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖకు సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. రంజాన్ పండుగ రోజు శ్యామ్యానాలు, తాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలని, రంజాన్, హోలీ, ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రంజాన్ పండుగ రోజు ములుగు ఈద్గాలో దాదాపు 5 వేల మంది ప్రార్థనలో హాజరు అవు తారని, అలాగే అన్ని మండల కేంద్రము లలోని ఈద్గాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సీహెచ్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు మిర్టీ రహమతుల్లా బేగ్, హాజీ ఆబ్దుల్లాహ్ బిన్ ఆహ్మమద్, సయాద్ షకిల్, రియాజ్ మిర్జా, ఖుతుబద్దిన్, ఆబ్బుల్ రబ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సృజనా టెక్‌ఫెస్ట్ విజయవంతం



**వరంగల్ వాయిస్, వరంగల్:** వరంగల్‌లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా స్థాయి "సృజనా టెక్‌ఫెస్ట్ –2024–25" మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, వినూత్న ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఈ టెక్‌ఫెస్ట్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ మరియు కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగాల విద్యార్థులు పాల్గొని, సమాజానికి ఉపయోగకరమైన సమస్యలను పరిష్కరించే ప్రాజెక్టులను ప్రదర్శించారు. ముఖ్యమైన ప్రాజెక్టులు అగ్రిమేట్ (ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ మెషిన్) –గవర్నమెంట్ పాలిటెక్నిక్, పరకాలగ్రీన్ హైడ్రోజెన్ బై ప్రాజెక్ట్ జీరో –గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్, సోలార్ పవర్డ్ స్మార్ట్ పంప్ ఫర్ ఇరిగేషన్ సిస్టమ్ –గవర్నమెంట్ పాలిటెక్నిక్, కాటారం, స్మార్ట్ ప్రెగ్నన్సీ మానిటరింగ్ సిస్టమ్ –గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్ వారివి ప్రదర్శించబడ్డాయి. నిట్ వరంగల్ ప్రొఫెసర్ ఏ. కుమార్ మరియు టీజీఆర్టీసీ హనమకొండ డిప్యూటీ రీజినల్ మేనేజర్ జి. మాధవరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి ప్రాజెక్టుల విశ్లేషణలో భాగస్వాములయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్ విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసిస్తూ, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని వినూత్న ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలని ప్రోత్సహించారు. జడ్పీహెచ్ఎస్–గిర్మాజిపేట, వరంగల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఈ టెక్‌ఫెస్ట్‌లో పాల్గొని ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం. వెంకన్న (మెకానికల్ ఇంజినీరింగ్ హెడ్ అండ్ జిల్లా కోఆర్డినేటర్, వరంగల్), ఎస్. రవీందర్ (కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ ఇంచార్జ్ హెడ్ అండ్ జిల్లా కోఆర్డినేటర్, వరంగల్) పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## ప్రశాంతంగా అకుట్ ఎన్నికలు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ సంఘం (అకుట్) ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు రిటర్నింగ్ ఆఫీసర్, సహాయ రిజిస్ట్రార్ సీహెచ్. ప్రణయ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వి శ్వ వి ద్యా ల య పరిధిలో మొత్తం రెండు కేంద్రాలలో ఎన్నికలు జరిగినట్లు, విశ్వవిద్యాలయం ఓటింగ్ కేంద్రం పరిపాలన భవనంలో, కొత్తగూడెం కేంద్రంలో జరిగినట్లు పేర్కొన్నారు. మొత్తం 77 మంది టీచర్లు ఉండగా 75 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఇద్దరు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదని తెలిపారు. ఫిబ్రవరి 5న మద్యాహ్నం 2.00 గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుందని ప్రణయ కుమార్ చెప్పారు. ప్రెసిడెంట్ గా ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, ఆచార్య బి.వెంకట్రామరెడ్డి పోటీలో ఉనట్లు, జనరల్ సెక్రటరీగా డాక్టర్ ఎల్.పీ.రాజ్ కుమార్, డాక్టర్ పి.శ్రీనివాస్ బరిలో ఉన్నారని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ ఆచార్య టి.సవిత జ్యోత్స్న, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ వి.రాము, కోశాధికారిగా డాక్టర్ డి.రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

# క్యాన్సర్ పేషెంట్‌కు చేయూతనిద్దాం..

**● ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు**

**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** ఆయన నిరుపేద పద్మశాలి బిడ్డ.. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబంలో జన్మించిన వల్లకట్ల కేశవులు ది కరీంనగర్ జిల్లా హుజరాబాద్ లోని మెట్టిపెల్లి గ్రామం. మరమగ్గాలు నేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చిన ఆయన కొంతకాలంగా చేనేత పని లేకపోవడంతో కుటుంబమంతా బతుకు తెరువు కోసం వరంగల్ కు వలస వచ్చింది. నిత్యం కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ఆ కుటుంబ పెద్దమనిషికి ఇప్పుడు పెద్ద రోగం వచ్చింది. క్యాన్సర్ అని తేలడంతో కుటుంబం కన్నీళ్లు పెట్టుకుంటూ ఆస్పత్రి ఖర్చులకోసం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. ఇప్పటికే అప్పో సప్పో చేసి సుమారు రూ. 5 లక్షలతో చికిత్స అందించినప్పటికీ ఇంకా ఖర్చులకు డబ్బులు కావాల్సి ఉంది. అంతేకాకుండా మెడిసిన్ ఖర్చులకు చేతిలో చిల్లి గవ్వాలని పరిస్థితి. అందుకోసం ఈ నిరుపేద కుటుంబం సాయం కోసం ఎదురుచూస్తూ ఆదుకోవాలని రెండు చేతులతో వేడుకుంటుంది. కేశవులుకు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. భార్య కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. దయార్థ హృదయులు ముందుకు వచ్చి తోచిన సాయం చేస్తే తమ కుటుంబానికి అండగా నిలిచిన వారవుతారని కేశవులు కూతురు సింధు వేడుకుంటోంది. సాయం అందించాలనుకునేవారు 9490704701 ఫోన్ పే నెంబర్ కు ఆర్థిక సాయం అందించాలని కోరుతుంది.



## అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మాజీ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్**



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే ముఖ్య ఉద్దేశంగా పరకాల నియోజకవర్గ శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణ 10వ వార్డులో స్థానిక మాజీ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు, పరకాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోద అనిత రామకృష్ణ, పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేరాల సిరికి సీఏ ఫలితాల్లో ఆల్ ఇండియా 35 వ ర్యాంక్





**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రానికి చెందిన చేరాల సిరి మంగళవారం వెలుబడిన సీఏ ఫలితాల్లో ఆల్ ఇండియా లెవెల్లో 35వ ర్యాంకు సాధించింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇన్ స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది జనవరిలో సీఏ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించగా కమలాపూర్ కు చెందిన చేరాల రాజ్ కుమార్–సరస్వతి దంపతుల కుమార్తె చేరాల సిరి సహస్ర పరీక్షలకు హాజరై సీఏ ఇంటర్మీడియట్ బోత్ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయిలో 35వ ర్యాంకు సాధించి ఔరా అనిపించింది. అంతే కాకుండా గతంలో రాసిన ఇంటర్మీడియట్ పరిక్షల్లోనూ సిరి రాష్ట్ర స్థాయిలో మెదటి ర్యాంక్ సాధించింది. సిరికి ఆలిండియా 35వ ర్యాంకు రావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాగా, బంధువులు స్నేహితులు సిరికి శుభాకాంక్షలు తెలిపారు.

## డీఈవో హనుమంతరావు ఆకస్మిక తనిఖీ




**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రార్థన సమయాని కంటే ముందుగానే పాఠశాలను సందర్శించి, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ప్రార్థన చేశారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా నిత్యం పాఠశాలలను పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. పాఠశాలలోనే మధ్యాహ్న భోజన రికార్డులను, విద్యార్థుల హాజరు పట్టికలను, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు పుట్టినరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** జమాల్ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను కనకయ్య యాదవ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట్ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు జన్మదినం సందర్భంగా గ్రామ సెంటర్ లో, కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిల్లా హరీష్, భూత్ కన్వీనర్ గోదారి యాకయ్య, యూత్ అధ్యక్షులు గోదారి రాజు, బాల్లె కొమురయ్య, గోదారి నరేష్, బాల్లె రాజు, అడ్డూరి సోమయ్య, బండి సాయిలు, బిర్రు భాస్కర్, కారింగుల శ్రీనివాస్, భైరబోయిన సంపత్, గోదారి సంపత్, పిడుగు సాంబయ్య, బండి రాజు, గోదారి సాయిలు, లాదెల్ల సదయ్య, గోదారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల కేంద్రంలో..



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు, టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీల్ రావు, దేవస్థానం డైరెక్టర్లు దారంపూర్ణ చందర్, బందెల వెంకన్న, బోట్ల వీరస్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎస్సీ నాయకులు నరుకుడు రవీందర్, రాఘవులు, రతన్ రావు, యూత్ అధ్యక్షుడు వినయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు కందికట్ల అనిల్, కొమ్ము రమేష్, వంగ సాయి, ఎండీ సుల్తాన్, మాజీ జడ్పీ కోఆప్షన్ ఎండీ సర్వర్, మాధవరావు, సొసైటీ డైరెక్టర్ల జూలపల్లి గంగాధర్ రావు, చాంప్లా నాయక్, సీనియర్ నాయకులు చంద్రరావు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## మల్లికాంబ మనోవికాస కేంద్రంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా కేంద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగులతో కలిసి మంగళవారం వర్ధన్నపేట శాసనసభ్యుడు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. తొలుత మానసిక వికలాంగుల పిల్లలు డాన్స్ ప్రోగ్రాం తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. మానసిక వికలాంగుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మానసిక రుగ్మత కలిగిన పిల్లలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత సిబ్బంది శుభాకాంక్షలు..



**వరంగల్ వాయిస్ హనుమకొండ :** నగరంలోని సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు జన్మదిన సందర్భంగా తన వ్యక్తిగత సిబ్బంది కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట

## దాస్యం వినయ్ భాస్కర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట వేశామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అబ్బు ఆధ్వర్యంలో సిటిజెన్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం మహిళలకు మంగళవారం నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో సర్వమత సౌభ్రాతృత్వం విలసిల్లుతుందన్నారు. మత సామరస్యానికి, పరమత సహనానికి తెలంగాణ నెలవని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని వివరించారు. అల్లా



కృపతో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అల్లా బోధించిన ప్రేమ, శాంతి మార్గాల్లో పయని ద్దామని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నల్లా సుధాకర్ రెడ్డి స్వరూప రాణి, మైనార్టీ నాయకులు ఖుద్దూస్, మహమ్మూద్ బ్రూహాన్, తదితరులు పాల్గొన్నారు.

# 6న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమకొండ జిల్లా స్థాయి యువ ఉత్సవ కార్యక్రమంలో యువత పాల్గొనాలని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ కోరారు. హనుమకొండ జిల్లాలోని పింగిలి డిగ్రీ మహిళా కళాశాల వడ్డేపల్లి హనుమకొండలో ఈనెల 06న నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని యువతీ యువకులకు వివిధ రకాలైన పోటీలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. యంగ్ రైటర్స్, యంగ్ ఆర్టిస్ట్, ఫొటోగ్రఫీ, ఉపన్యాసం, సంస్కృతిక జానపద నృత్యం(గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ ( గ్రూప్, వ్యక్తిగత) లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వీరిలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ, తృతీయ నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాబట్టి, హనుమకొండ జిల్లాలోని యువజన సంఘాలు, కళాశాల విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరని పూర్తి వివరాలకు 9908069469, 9502449469 గల నెంబర్లకు తెలియజేయగలరన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్



**వరంగల్ వాయిస్, సంగెం :** బహిరంగ ప్రదేశాలలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లారి గూడెం అవుట్ కర్ట్స్ లో టాస్క్ ఫోర్స్ బృందం పేకాట రాయుళ్లపై దాడి చేసి ఐదుగురిని పట్టుకున్నారు. వారి నుంచి ప్లే కార్డ్స్, మొత్తం రూ.24,680ను స్వాధీనం చేసుకొని తదుపరి చర్యలు నిమిత్తం నిందితులను సంగెం పోలీసులకు అప్పగించారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ రంజిత్ కుమార్, ఎస్సై దిలీప్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది, సంగెం పోలీసులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయాలి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** గ్రామపంచాయతీలో పేరుకుపోయిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అడిషనల్ డీఆర్డీఏ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో పనులు జరిగేలా చూడాలని ప్రతిరోజు ప్రతి గ్రామపంచాయతీలో 40మందికి తక్కువ కాకుండా పనులకు వచ్చేలా చూడాలని ఆదేశించడం జరిగింది. మార్చి 2025 వరకు ఉన్న టార్గెట్ పనులు ఏవైతే ఉన్నాయో అనగా మెటీరియల్, లేబర్ సంబంధించిన బడ్జెట్ మొత్తం వినియోగించేటట్లు పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ విమల, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, ఈసీలు శ్రీధర్, రాము, టి ఏ లు సుధాకర్, శ్రీధర్, సురేష్, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# స్పందించిన మున్సిపల్ కమిషనర్

## ప్రమాదకర గుంతను పూడ్చారు

## వరంగ వాయిస్ కథనానికి స్పందన

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వరంగల్ వాయిస్ దినపత్రికలో సోమవారం గుంతను తవ్వారు.. పూడ్చడం మరిచారు అనే పేరుతో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కమిషనర్ స్పందించారు. మంగళవారం తవ్వి వదిలేసిన గుంతను మున్సిపల్ సిబ్బందితో పూడ్చి చదును చేశారు. దీంతో స్థానిక కాలనీవాసులు వరంగల్ వాయిస్ దినపత్రికకు ధన్యవాదాలు తెలిపారు.


గుంతను తవ్వారు.. పూడ్చడం మరిచారు

# టీఎన్జీవో డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీఓస్ డైరీని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు హనుమకొండ జిల్లాను అభివృద్ధిలో సంక్షేమ పథకాలు అమలులో అగ్రభాగన నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యక్రమానికి విచ్చేసిన మహిళా ఉద్యోగులు అందరికీ మార్చి 8 మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యమై కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సిటీ క్యాలెండర్, పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, మొయిజ్, లక్ష్మీప్రసాద్ ,హనుమకొండ సీటీ యూనిట్ అధ్యక్షులు ప్రణయ్, కార్యదర్శి పృథ్వీ, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు అశోక్ కార్యదర్శి నరేష్, జిల్లా నేతలు రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, రాజ్యలక్ష్మి, సింధూరాణి , పావని, శ్రీలత, గోపి కిషోర్, రమేష్, రాజీవ్, అనూప్, అశ్విని, శ్రీనివాస్, సుధాకర్, రజిత, నిఖిల్, రఫీ, వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**➲ ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్, తెలంగాణ శాఖ అధ్యక్షుడు బాసబత్తిని రాజేశం**




**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టినందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్, తెలంగాణ శాఖ తరపున ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్, తెలంగాణ శాఖ అధ్యక్షుడు బాసబత్తిని రాజేశం కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే, రాష్ట్రంలోని చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తెలంగాణ ప్రభుత్వ చేనేత జౌళి శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామాయ్యర్ కు వినతిపత్రం అందజేశారు. రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ ద్వారా 21,000 కోట్లు కేటాయించినప్పటికీ, రెండవ అతిపెద్ద ఉపాధి రంగమైన చేనేత రంగానికి కనీసం 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. చేనేత కుటుంబాలకు 100 శాతం సబ్సిడీతో "హౌస్-కమ్-వర్క్‌షెడ్" పథకం అందించాలన్నారు. త్రిఫ్ట్ పథకానికి నిధులు కేటాయించి కొనసాగించాలని కోరారు. నూలుపై సబ్సిడీ పథకాన్ని రైతులకు ఎరువుల సబ్సిడీ విధానంలో కొనసాగించి, ఆర్థిక భారం లేకుండా చేయాలని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు 10 లక్షల ఆరోగ్యభీమా పథకం అమలు చేయాలని, గీత కార్మికులకు అందజేస్తున్న విధంగా, చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనారోగ్యం లేదా ఆత్మహత్యతో మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు "చేనేత భీమా పథకం" అమలు చేయాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమస్యలన్నింటిని పరిష్కరించి చేనేత రంగాన్ని కాపాడాలని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్, తెలంగాణ శాఖ అధ్యక్షుడు బాసబత్తిని రాజేశం కోరారు.

# జీఎస్టీ అధికారులకు చెక్కుల అందజేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారం నిర్వహిస్తున్న అడ్తి సభ్యులు చాంబర్‌కు రూ.5000 విలువైన ప్రొఫెషన్ టాక్స్ చెక్కులను (డీసీటీఓ, వరంగల్ పేరున) అందజేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ జీఎస్టీ అధికారులను చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయానికి ఆహ్వానించి వారికి శాలువాతో సత్కరించి సభ్యులు అందించిన 223 చెక్కుల ద్వారా మొత్తంగా రూ.11,15,000ను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్ కోశాధికారి అల్లే సంపత్, అడ్తి సెక్షన్ అధ్యక్షులు ఎన్.రెడ్డి లింగారెడ్డి, ఛాంబర్ సలహాదారు వెల్ది చక్రధర్ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించే సమయంలో ఉపాధ్యాయుల సమస్యలను విద్యార్థులు గుర్తిస్తారని అన్నారు. విద్యార్థులు ఈరోజు పాఠశాలలను చక్కగా నడిపించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వై విజేందర్ రెడ్డి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు బొద్దిరెడ్డి భగవాన్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

## మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్



**వరంగల్ వాయిస్, నడికూడ :** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని, గత ప్రభుత్వంలోని నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులు గురిచేసిన ధైర్యం, ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ఆ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం నడికూడ మండల కేంద్రంలోని రామకృష్ణాపురం, కంఠాత్మకూర్, ధర్మారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రామకృష్ణాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్లి లింగా రెడ్డి, కంఠాత్మకూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బైరపాక భద్రయ్య, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడల రమేష్ ల అధ్యక్షతన ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మండల సమన్వయ కమిటీ సభ్యులు హాజరై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తూ ప్రజా సంక్షేమం కోసం గ్రామాల అభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తోందన్నారు. గ్రామాల్లో ఇప్పటి వరకు మంజూరైన నిధులు, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి డా.మలహాల్ రావు, మాజీ జడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్, మాజీ జడ్పీటీసీ పాడి కల్పనా దేవి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, గోల్కొండ సదానందం,పెద్ద బోయిన రవీందర్ యాదవ్, పర్నెం తిరుపతి రెడ్డి, బొల్లె భిక్షపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడం హర్షనీయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆరోగ్యానికి మేలు చేసే చిరుధాన్యాలను పండించే రైతులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం వాటి రవాణాకు 50 శాతం సహకారం అందించాలన్న నిర్ణయం హర్షదాయకమని మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ అన్నారు. వీటిని సాగు చేసే రైతులు తక్కువగా ఉన్నందున ఈ ధాన్యాల ఖరీదు ప్రస్తుతం కాస్త ఎక్కువగా ఉందని ప్రభుత్వాలు ఇలాంటి సబ్సిడీలు ఇవ్వడం ద్వారా రైతులు కూడా వీటిని పండించడానికి మొగ్గు చూపుతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చిరుధాన్యాలలో అత్యంత పోషక విలువలు, రోగ నిరోధక శక్తిని పెంచే గుణం ఉన్నందున ఇప్పుడు ప్రజలలో అవగాహన పెరిగిందని తెలిపారు. చాలామంది వీటిని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటున్నారని ఆయన అన్నారు. చిన్ననాటి నుంచి పిల్లలకు చిరుధాన్యాలతో తయారుచేసిన చిరుతిళ్లను అలవాటు చేయటానికి "రికార్డ్ మిల్లెట్ హబ్"నిర్వాహకులు కుసుమ సురేష్, మిల్లెట్ కుకింగ్ ఎక్స్‌పర్ట్ కుసుమ కవితలతో కలిసి నగరంలోని పాఠశాలలలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు మంచి స్పందన వస్తుందని పేర్కొన్నారు. సహకరిస్తున్న స్కూలు యాజమాన్యాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మిర్చి రైతులకు మజ్జిగ అందించాలి



**వరంగల్ వాయిస్, ఏనుమాముల :** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ద్వారా మిర్చి రైతులకు మజ్జిగ అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వరంగల్ ఏనుమాముల మార్కెట్ కు మిర్చిని అమ్మకానికి తీసుకొచ్చిన రైతులకు సౌకర్యాలు కల్పించేలా చూడాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ కోరింది. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యదర్శికి మంగళవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ బృందం మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కెట్ కు రోజురోజుకు మిర్చి రైతులు బస్తాలు తీసుకురావడం పెరుగుతుందన్నారు. ఓ పక్కన ఎండలు విపరీతంగా కొడుతున్నాయని, రైతులు ఇతర జిల్లాల నుంచి, ఆయా గ్రామాల నుంచి రాత్రి బయలుదేరి మార్కెట్ కు వచ్చిన తర్వాత రోజంతా మార్కెట్లోనే కాంటాలు అయ్యేదాకా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ ఎండల వలన అస్వస్థతకు గురికాకుండా రైతులను చూసుకోవలసిన బాధ్యత మార్కెట్ అధికారులదేనని అన్నారు. కావున, తక్షణ ఉపశమనానికి రైతులకు మార్కెట్ లో మజ్జిగను అందించేలా చూడాలని మార్కెట్ కార్యదర్శికి తెలంగాణ రైతు సంఘం కోరుతోంది. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి అంశాల్ రెడ్డి, కమిటీ సభ్యులు రాజు, రవీందర్ పాల్గొన్నారు.

# రామప్పకు విదేశీ పర్యాటకులు రాక

- అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యాటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే 2న ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన మహిళలు హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కీం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20 లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యాటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరీమణులను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డీపీఓ దేవ్ రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ డి.ధనరాజ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

## సెంటర్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్** : రేపటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో సర్వం సిద్ధంగా ఉన్నాయని మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్మీడియట్, ఒకేషనల్ కలిపి (9317) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, చీఫ్ సుపరిండెంట్స్ (20)మంది, డిపార్ మెంట్ అధికారులు (20) మంది తదితర సిబ్బందితో కలిసి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోని సిద్ధంగా ఉన్నామని చెప్పారు. జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం పట్టణంలోని మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ శాఖ స్కూళ్లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. క్లాస్ రూములు, పరిసరాలను కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, ల్యాబ్, తదితర గదులను తనిఖీ చేశారు. పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.వీరబ్రహ్మాచారి, మహబూబాబాద్ ఆర్డీఓ కె.కృష్ణవేణి, డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

# ముస్తాక్ హుస్సేన్ సేవలు అభినందనీయం



**వరంగల్ వాయిస్, బెజ్జూర్** : మండల కేంద్రానికి చెందిన ముస్తక్ హుస్సేన్ బెజ్జూర్ సామాజిక ఆసుపత్రిలో కాంటిజెంట్ వర్కర్ గా గత 35 సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్నారని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అవినాష్ తెలిపారు. ఆయన సేవలకు గాను సిబ్బందితో కలిసి శాలువాతో ముస్తక్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించి అన్ని తానై అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, ఆస్పత్రి పర్యవేక్షణ అటెండర్, స్వీపర్, వాచ్ మెన్ ఎవ్వరూ లేని సమయంలో అన్ని తానై ఆసుపత్రిని, సిబ్బందికి గ్రామ ప్రజలకు గత 35 సంవత్సరాల నుంచి అవిశ్రాంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు. ఆయన చేస్తున్న సేవలు, జీవితం ఇతర ఉద్యోగులకు ఆదర్శమని కొనియాడారు. ఉద్యోగంలో ఉన్నతంగా ఎదగాలని, ఆయన ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం సిబ్బందితో కలిసి 35 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్నందుకు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ఆయేషా, పీహెచ్ఎన్ కమల, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, స్టాఫ్ నర్స్ మండల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమి యజమాన్య విస్తరణపై శిక్షణ



**వరంగల్ వాయిస్, గణపురం** : మండలంలోని ఘనపురం రైతు వేదికలో నీరు, భూమి యాజమాన్య శిక్షణ, పరిశోధనా సంస్థ వలంటరీ హిమాయత్ సాగర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు భూమి నీటి సంరక్షణ యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సహాయ వ్యవసాయ సంచాలకులు కె.సునీత, వలంటరీ వ్యవసాయ అధికారి ఎస్.అన్నపూర్ణ, సహాయ వ్యవసాయ సంచాలకులు బాపూరావు, రమేష్, వ్యవసాయ అధికారి ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేల, నీటి వినియోగం భూ సంరక్షణ పద్ధతులు,సేంద్రీయ వ్యవసాయం, ఆయిల్ ఫామ్, తోటల సంరక్షణ ప్రాంతాల్లో నేల, నీటి సంరక్షణ పద్ధతులు, వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులు, నీటి కుంటలు, మల్చింగ్ విధానం, కలిగే ప్రయోజనాలు ఇంకుడు గుంతలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.

# పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బందితో (దర్బార్) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం నిత్యం వ్యాయామం, యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. వేసవి తాపానికి సిబ్బంది గురవ్వకుండా బారక్స్ లో ఎయిర్ కూలర్స్, నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. చిత్తశుద్ధితో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు పేరు తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ డీఎస్పీ తిరుపతి రావు, ఏఆర్ డీఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బీ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐలు అనిల్, భాస్కర్, సోములు, నాగేశ్వరావు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# బేస్ బాల్ క్రీడాకారులను అభినందించిన అధికారులు..

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వరకు జరిగిన ఐదవ రాష్ట్రస్థాయి బేస్ బాల్ సబ్ జూనియర్ బాల బాలికల పోటీల్లో రాష్టస్థాయిలో రన్నర్స్ గా నిలిచిన బాలుర జట్టును మంగళవారం ఐడీఓసీలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మచారి అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో సీనియర్ బేస్ బాల్ పోటీల్లో కూడా మూడో స్థానం సాధించారని, ఇప్పుడు సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో ప్రథమ స్థానంలో నిలిచి మహబూబాబాద్ జిల్లా పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బెస్ట్ పిక్చర్ గా అవార్డు అందుకున్న కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థి పరమేష్ ను, జిల్లా బేస్బాల్ క్రీడాకారులను పతకాలు సాధించేలా ప్రోత్సహిస్తున్న మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీని ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ అభినందించారు. ఇంకా మరెన్నో పథకాలు సాధించేలా నిత్య సాధన చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ సూచించారు. క్రీడాకారులను, జిల్లా అసోసియేషన్ ను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బేస్ బాల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్, డీవైఎస్ఓ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# షహీద్ మేరెడ్డి చంద్రారెడ్డికి ఘన నివాళి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏబీవీపీ హనుమకొండ ఆధ్వర్యంలో షహీద్ మేరెడ్డి చంద్రారెడ్డి వర్ధంతి కార్యక్రమం ఏబీవీపీ కార్యాలయం బాలసముద్రంలో నిర్వహించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఉస్మానియా ఉద్యమ కెరటం, విద్యార్థుల గుండె ధైర్యం, జాతీయవాదుల ధృవతార, నక్సల్ మూకలకు సింహస్వప్నం షహీద్ మేరెడ్డి చంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ మేరెడ్డి చంద్రన్న ఉమ్మడి పాలమూరు ప్రాంతం నుంచి యూనివర్సిటీకి ఉన్నత చదువులకోసం వచ్చి చదువుతో పాటు సామాజిక స్పృహతో నిరుపేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారి సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తరుణంలో విద్యార్థులకు, యూనివర్సిటీకి ఒక ఐకాన్ గా మారడం జరిగిందని పేర్కొన్నారు. చంద్రన్న నాయకత్వంలో విద్యార్థులు అందరూ జాతీయవాద లక్షణాలను పెంపొందించుకొని నేషన్ ఫస్ట్ ఫిలాసఫీతో ముందుకు కదులుతున్న సందర్భంలో వామపక్ష, నక్షలైట్ భావజాలం కలిగిన




వారికి కంటగింపుగా మారడంతో మార్చ్ 4, 1997న తుపాకులతో కాల్చడం జరిగింది. చంద్రన్న తుపాకీ గుళ్లను సైతం లెక్కచేయకుండా నరహంతక నక్సలైట్లను తరుముతూ కుప్పకూలడం జరిగిందని వారు తెలియచేశారు. మనమందరం వారి ఆశయాలను కొనసాగిస్తూ, దేశ భక్తిని కలిగి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సంఘటన కార్యదర్శి కుంట హర్షవర్ధన్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఆరేపెల్లి సుజిత్, హరిచరణ్, శ్రీశాంత్, భారత్ పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే హింసా రహిత సమాజం సాధ్యం

**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోనే హింస రహిత సమాజాన్ని స్థాపించవచ్చునని ఆత్మకూరు సీఐ ఆర్. సంతోష్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళలు, బాలికలపై హింసా నివారణకు మండల ప్రభుత్వం శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ సంతోష్ పాల్గోని మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళలకు పురుషులకు అన్ని రంగాలలో సమాన హక్కు కల్పించినప్పటికి మహిళలు అనేక రకాలుగా వివక్షకు గురవుతున్నారని తెలిపారు. మహిళల, బాలికల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని ముఖ్యంగా లింగ నిర్ధారణ నిషేధం చట్టం, బాల్యవివాహాల నిర్మూలణ చట్టం, వరకట్నం నిషేధం చట్టం, గృహ హిమ నుండి మహిళ రక్షణ చట్టం, లైంగిక వేధింపులు నిరోధక చట్టం, పోక్సో మొదలగు చట్టాలపై అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురుకుంటున్న మహిళలు 100 టోల్ ఫ్రీ, షీ టీమ్స్ సంప్రదించాలని అన్నారు. పాఠశాల స్థాయిలో సర్వోదయ సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీస్ ఏర్పాటు చేసి చైల్డ్ రైట్స్, చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్స్ తెలియజేయడం అభినందనీయమన్నారు. సర్వోదయ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్




మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసలు, వివక్షలను పర్యవేక్షణకు మహిళ సహాయత కమిటీస్ సర్వోదయ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమస్యల్లో ఉన్న మహిళలు కమిటీస్ ద్వారా గ్రామ స్థాయిలో వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.చైతన్య, సబ్ ఇన్ స్పెక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ గణపతి స్కూల్ అసిస్టెంట్ డిప్యూటీ పీఎంఓ రవీందర్, హెల్త్ సూపర్ వైజర్ సంపత్, రాజ్యలక్ష్మి, సర్వోదయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, మహిళ సంఘం లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
మంగళవారం 04 మార్చి 2025
7

# సిరాజ్‌తో డేటింగ్‌పై నోరువిప్పిన బిగ్‌బాస్ బ్యూటీ





ఇండియన్ స్టార్ క్రికెటర్‌లు, బాలీవుడ్ హీరోయిన్‌ల మధ్య డేటింగ్ వార్తలు రావడం సహజమే అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు క్రీడ ప్రముఖులు సినీ నటుల మధ్య వార్తలు రాగా.. అందులో కొన్ని నిజం కూడా అయ్యాయి. అయితే తాజాగా స్టార్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌తో బిగ్‌బాస్ 13 ఫేమ్ నటి మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. దీనికి ముఖ్య కారణం సిరాజ్, మహిరాలు ఇన్‌స్టాగ్రామ్ ఒకరినొకరు ఫాలో అవ్వడమే. అయితే ఈ ఫాలోయింగ్ లైక్‌ల వరకు వెళ్లడంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారా అని గాసిప్స్ స్టార్ట్ అయ్యాయి. అయితే ఈ పుకార్లపై తాజాగా స్పందించింది మహిరా శర్మ. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నేను ఎవరినీ డేట్ చేయడం లేదు. సిరాజ్‌తో డేటింగ్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదు. పబ్లిక్ ఫిగర్‌గా ఇలాంటి పుకార్లను ఎదుర్కోవడం సర్వసాధారణం. అభిమానులు తమకు నచ్చిన విధంగా ఎవరితోనైనా లింక్‌లు పెడుతారు. ఇంతకుముందు బిగ్ బాస్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటివి జరిగాయంటూ మహిరా చెప్పుకొచ్చింది.

# 15 ఏళ్లలో ప్రేమ, పెళ్లి, విడాకులు



### సమంత సినీజీవితంలో ఎన్నో మలుపులు

టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. స్టార్ హీరోయిన్‌గా ఓ రేంజ్‌లో పాపులారిటీ సంపాదించుకున్న ఈ భామ ఆ తర్వాత నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకుంది. సంసారం సజావుగా సాగుతున్న సమయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి అతని నుండి విడిపోయింది. ఇక ప్రస్తుతం సింగిల్‌గా ఉంటుంది. ఇక చైతూ నుండి విడిపోయిన తర్వాత సమంతకి మయోసైటిస్ అనే వ్యాధి బయటపడిరది. చాలా రోజుల పాటు ఈ వ్యాధితో బాధపడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే చివరికి ఆ వ్యాధితో ధీటుగా ఎదుర్కొని మళ్లీ సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతుంది. అయితే సమంత సినిమాల్లోకి వచ్చి 15 ఏళ్లు పూర్తయ్యాయి. 2010లో విడుదలైన ఏ మాయ చేసావే సినిమా ద్వారా సమంత ఆరంగేట్రం చేసింది. ఈ మూవీ ఫిబ్రవరి 26,2010న విడుదలై పెద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో సమంతతో చైతూ జంటగా నటించాడు. ఈ మూవీ సమయంలోనే వారిద్దరి మధ్య ప్రేమ పుట్టిందని టాక్. అయితే ఏ మాయ చేశావే సినిమా విడుదలై 15 ఏళ్లు కావడంతో, సమంత సినీ జర్నీ కూడా 15 ఏళ్లు పూర్తి అయింది. ఈ సినీ ప్రయాణంలో సమంత.. అల్లు అర్జున్, ఎన్టీఆర్, పవన్ , మహేష్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి అలరించిఆంది. తమిళంలో కూడా వరుస సినిమాలు చేసింది. చివరిగా సమంత తెలుగులో ఖుషి, తమిళంలో కాతువాక్కుల రెండు కాదల్ సినిమాల్లో నటించింది. ఈ సినిమాల తరువాత సమంత జీవితంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. విడాకులు, మయోసైటిస్ వ్యాధి , తండ్రి చనిపోవడం ఇలా సమంతని అనేక సమస్యలు చాలా ఇబ్బంది పెట్టాయి. ఇప్పుడిప్పుడే వాటి నుండి బయటపడుతున్న సమంత.. మా ఇంటి బంగారం అనే తెలుగు సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా ద్వారా నిర్మాతగా కూడా పరిచయం కానుంది. ఈ క్రమంలోనే సమంత సినీ రంగంలోకి వచ్చి 15 ఏళ్లు పూర్తి కావడంతో తన ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలను పంచుకుంటూ కృతజ్ఞతలు తెలిపింది. జీవితంలో ఎన్నో సవాళ్లని ఎదుర్కొన్న సమంత ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సోనాక్షి సిన్హా

హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు సుధీర్ బాబు. గతేడాది హరోంహర, మా నాన్న సూపర్ హీరో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇవి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ప్రస్తుతం జటాధర అనే సినిమా చేస్తున్నాడు. మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకి వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తుండగా.. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాతో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్చి 08 నుంచి సోనాక్షి జటాధర షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవలే హీరమండి: డైమండ్ బజార్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకుంది సోనాక్షి.





# ఒకేసారి 500 మందితో ..

దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా సినిమాలోని పాట కోసమే ఏకంగా 500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దింపినట్లు వార్తలు వస్తున్నాయి. 500 మంది డ్యాన్సర్లతో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్‌లు ఏ రేంజ్‌లో ఊగిపోతాయో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ మధ్య వచ్చే ఈ డ్యాన్స్‌లో మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త గీతాన్ని తీర్చిదిద్దుతుంది చిత్రబృందం. యష్‌రాజ్ స్టూడియోలో ప్రస్తుతం ఈ డ్యాన్స్ షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం.



# ఆ ముద్దు జీవితాంతం గుర్తుండిపోతుంది

అక్కినేని మూడో వారసుడు నాగ చైతన్య ఈ మధ్య కాలంలో తెగ హాట్ టాపిక్ అవుతున్నాడు. పెళ్లిళ్లు, సినిమాలతో చైతూ పేరు మారుమ్రోగిపోతుంది. ముందుగా చైతూ ఏ మాయ చేశావే సినిమా సమయంలో సమంతతో ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లు మంచిగానే ఉన్న ఈ జంట 2021లో విడాకులు తీసుకున్నారు.వారి నిర్ణయం అందరిని ఆశ్చర్యపరచింది. అసలు ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఈ విడాకులు తీసుకోవడానికి గల కారణం ఏంటనేది ఇప్పటికీ ఎవరికి తెలియదు. ఇక సమంత నుండి విడిపోయిన తర్వాత కొన్నాళ్ల పాటు సింగిల్‌గా ఉన్న నాగ చైతన్య మరో టాలీవుడ్ నటి శోభిత ధూళిపాళ్లతో ప్రేమాయణం నడిపి ఆమెని పెళ్లి చేసుకున్నాడు. వీరి పెళ్లి అన్నపూర్ణ స్టూడియోలో అట్టహాసంగా జరిగింది. ఇక ఈ జంట కూడా అడపాదడపా తళుక్కున మెరుస్తూ అందరిని దృష్టిని ఆకర్షిస్తున్నారు. అయితే నాగ చైతన్యని రానా ఇంటర్వ్యూ చేసిన పాత వీడియో ఒకటి నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇందులో రానా.. చైతూని తొలి ముద్దు అనుభవం గురించి అడగగా, తాను తొమ్మిదో తరగతిలోనే మొదటి ముద్ద ఇచ్చిన విషయాన్ని బయటపెట్టారు. అప్పుడు ఇచ్చిన ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది అంటూ నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకు రావడం విశేషం. ఇక ఇదే సమయంలో ఓ అభిమాని తనతో ..సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పిందట. ఇది తనకు జీవితాంతం గుర్తుండే జ్ఞాపకం అని కూడా చైతూ అన్నారు.

# ఘనంగా సురమాంబ ఉత్సవాలు

- గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మార్త రమేష్



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని సురమాంబ, కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆహ్వానం మేరకు నిమ్స్ అనుసంధాన అధికారి డాక్టర్ మార్త రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సురమాంబ, కంఠమహేశ్వర స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా దేవతా మూర్తులకు డాక్టర్ రమేష్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మార్త రమేష్ మాట్లాడుతూ గౌడ కులదేవతలైన సురమాంబ, కంఠమహేశ్వర స్వామి దీవెనలతో గౌడ కులస్తులందరూ ఆరోగ్యంగా, ఆర్థికంగా బలోపేతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు. తన జన్మ ధన్యమైందన్నారు. ఈ అవకాశం కల్పించినందుకు గౌడ కుల పెద్దలకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎలుకుర్తి హవేలి గ్రామ గౌడ కుల పెద్దలు బొడిగ శోభన్-అన్నపూర్ణ, భీమగాని యాదగిరి-అరుణ, భీమగాని సదానందం-కోమల దంపతులకు నూతన వస్త్రాలు కానుకలుగా అందజేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పథకాల అమలులో లీడర్ అయినా, క్యాడర్ అయినా అక్రమ పద్ధతిలో డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగుస్తున్న క్రమంలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు జరిగాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి డివిజన్ పరిధిలో నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పార్టీ నాయకులు వార్డుల్లో ప్రతిరోజు పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు, తనకు మధ్య నాయకులు వారధిగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగినా, పైసలు వాసులు చేసినా సహించేది లేదన్నారు. న్యాయ బద్దంగా అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేయాలన్నారు. గడిచిన 14 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, మామిండ్ల రాజు, సయ్యద్ విజయ శ్రీ రాజాలి, మానస రాంప్రసాద్, నెక్కొండ కవిత కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, అంబేద్కర్ రాజు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్, జిల్లా ఆర్ టీపీ సభ్యులు పల్లకొండ సతీష్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నేతలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# సమానత్వంతోనే పురోగతి

- 'మిషన్ వాత్సల్య'కు అర్హులను ఎంపిక చేయాలి
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ, పురుష సమానత్వంతోనే సమాజం పురోగతి సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితో పాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారన్నారు. స్త్రీ, పురుష సమానత్వం సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందన్నారు.
గౌరవ అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం మాట్లాడుతూ భిన్న రంగాలలో మహిళలు రాణిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. ఎలాంటి అంతరాలు లేకుండా బాలబాలికలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలన్నారు. నేడు సమాజంలో బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, విదేశాల్లోనూ విద్య, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ కె.అనితా రెడ్డి, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉమెన్స్ సెల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీధర్ కుమార్ లోథ్, తిరునహరి శేషు, మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అర్హులను ఎంపిక చేయాలి..

మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య కోరారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఎంపిక చేయాలన్నారు. తల్లితండ్రులు లేని బాలబాలికలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాల రక్షా భవన్ జిల్లా కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇంచార్జి ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, సీడబ్ల్యూసీ మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.మౌనిక, శిశు గృహ ఇంచార్జి మేనేజర్ ఎ.మాధవి, సోషల్ వర్కర్లు ఎం.శ్రీనివాసులు, జి.సునీత, ఎస్.చైతన్య, ఓఆర్డబ్ల్యూ పి.విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వాకర్ గందే శ్రావణ్ కు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న వాకర్ గందే శ్రావణ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందడంపై భద్రకాళి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సంతాపం ప్రకటించారు. ఆయన అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. శ్రావణ్ అందరితో ఆత్మీయంగా మెలిగేవారని గుర్తు చేసుకున్నారు. వారికి స్వర్గలోక ప్రాప్తి కలగాలని ఆకాంక్షించారు. భద్రకాళి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్త రాజేందర్ అధ్యక్షతన మంగళవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొని శ్రావణ్ కుమార్ కు శ్రద్ధాంజలి ఘటించారు.

# రెవెన్యూ వసూళ్లపై సీరియస్

- సమీక్షా సమావేశంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- సిబ్బందికి షోకాజ్ నోటీసుల జారీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్ను వసూళ్ల పురోగతిపై రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐల వారీగా ఇప్పటివరకు పన్ను వసూళ్ల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వసూళ్ల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్థిక సంవత్సరం ముగింపుకు చేరుకునే సమయంలో ఆర్ఐలు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరికాదన్నారు. నిర్లక్ష్యాన్ని వీడి అంకితభావంతో పన్నులు సేకరించి లక్ష్యాలను సాధించాలన్నారు. లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్, ఆర్ఓలు యూసూఫొద్దిన్, షహజాది బేగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, యేర్షద్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com